ప్రజాశక్తి

సోమవారం 17 ఏప్రిల్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





పడిపోయిన 'మామిడి' ధరలు

- సీజన్ ఆరంభం ఫిబ్రవరిలో టన్నుకు రూ.70 వేలు
- నేడు రూ.5 వేల నుంచి రూ.20 వేలకు తగ్గిపోయిన వైనం



ప్రజాశక్తి - విజయవాడ రూరల్

ఆసియాలోనే అతి పెద్దదైన నున్న(విజయవాడ)మామిడి మార్కెట్‌లో వ్యాపార లావాదేవీలు ఊపందుకున్నాయి. మార్కెట్‌లో సుమారు 80 మంది వ్యాపారులుండగా, 40 మందికి మించి షాపులరింకా ప్రారంభించలేదు. ఉమ్మడి కృష్ణా, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాల నుంచి మామిడి రైతులు మామిడి కాయలను తీసుకొస్తున్నారు. అకాల వర్షాల ప్రభావం కారణంగా మామిడి ధరలు అమాంతంగా పడిపోయాయి. సీజన్ ఆరంభంలో బంగినపల్లి రకం మామిడి ధరలు టన్ను రూ.70 వేల నుంచి రూ.90 వేలు ధర పలుకగా, ప్రస్తుతం ధరలు అత్యంత దారుణంగా పడిపోయాయి. టన్ను మామిడి కాయల ధర కనిష్టంగా రూ.5000 ఉండగా, గరిష్ట ధర రూ.20 వేలుగా నమోదైంది. ఇదే పరిస్థితి కొనసాగితే, ఈ ఏడాది మామిడి రైతులు నష్టాలను చవి చూడాల్సిందేనని రైతులు వాపోతున్నారు. ఇదిలావుండగా, ఢిల్లీ, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులు (బయ్యర్లు) నున్న మార్కెట్‌కు రాగా, రంజాన్ పండుగ తర్వాత మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి కూడా వ్యాపారులు రానున్నారు. ఈ ఏడాది మామిడి ధరలపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి మామిడికాయలను కోయించి, (మిగతా 6లో)

ఇటీవల కురిసిన వర్షాలతో మామిడికి నష్టం

నున్న మ్యాంగో గ్రోయర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

నున్న మార్కెట్లో ఇప్పటి వరకు 40 షాపులు ప్రారంభమయ్యాయి. వారిలో 15 మంది సొంత వారు కాగా, మిగిలిన వారు అద్దెకు షాప్ లు తీసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి సేల్‌లు వస్తున్నారని, అయితే, దేశ వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల ప్రభావం వల్ల కాయలో నాణ్యత లోపించింది. ఫలితంగానే మామిడి ధరలు గణనీయంగా పడిపోయాయి. నున్న మార్కెట్‌లో మంగు ఉన్న కాయలు, నాణ్యత లేని కాయలు వస్తున్నాయి. దానివల్ల మంచి ధర పలకడం లేదు.

ఉపాధి కూలీలకు పుట్టెడు కష్టాలు

- టెంట్లు లేక మండుటెండలో పనులు
- మస్తర్ల కోసం పడిగాపులు
- యాత్ర బృందాలకు కూలీల మొర



ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

ప్రజాశక్తి-కష్ణాప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఉపాధి కూలీలను పుట్టెడు కష్టాలకు గురిచేస్తున్నాయి. బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెట్టడంతో రోజువారీ పని దినాల్లో తగ్గిపోతున్నాయి. పని ప్రదేశాల్లో టెంట్లు సమకూర్చక పోవడంతో వేసవి మండు టెండలోనే కూలీలు పని చేయాల్సి వస్తోంది. అరకొరా కూలీకి రెండు పూటలా పని చేయాలని నిబంధనలు, ఆన్లైన్ మస్టర్ల విధానం తీసుకురావడము సమస్యగా మారింది. వ్యవసాయ కార్మిక సంఘం (వ్య.కా.స) ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలో మూడు బృందాలు ఉపాధి సైకిల్ యాత్రలు నిర్వహిస్తున్నాయి. ఒక్కొక్కటి రోజుకు 5 గ్రామాలు చొప్పున మూడు బృందాలు 15 గ్రామాల్లో పర్యటిస్తున్నాయి. కూలీలు తమ సమస్యలను ఈ బృందాల వద్ద ఏకరువు పెడుతున్నారు.

జగనన్న ఇల్లు కడితే
ఏడాది పాటు ఉపాధి దూరం

వ్యవసాయ యాంత్రీకరణ, ఆక్వాసాగు విస్తీర్ణం పెరగడంతో ఏటేటా (మిగతా 6లో)



మోడీని గద్దె దించుదాం

కండ్రికలో జరిగిన ప్రచారభేరి కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు, సిపిఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు వార్త 4లో

జెజెఎంతో ప్రతి ఇంటికీ మంచినీరు

- ఎన్‌టిఆర్ జిల్లాలో వచ్చే మార్చి నాటికి పూర్తి
- రూరల్ వాటర్ సప్లై ఎస్ఇ వెంకటరమణ

ప్రజాశక్తి-విజయవాడ


ఎన్‌టిఆర్ జిల్లాలో జలజీవన్ మిషన్ (జెజెఎం) పథకం ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రూరల్ వాటర్ సప్లై స్కీమ్ (ఆర్‌డబ్ల్యుఎస్) ఎస్ఇ డి.వెంకటరమణ తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో గ్రౌండ్ వాటర్, బోర్ వాటర్ కలుషితమవుతున్న నేపథ్యంలో కృష్ణా వాటర్‌ను సరఫరా చేసి, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల ద్వారా ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు జెజెఎం స్కీమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జెజెఎం స్కీమ్ అమలు, పురోగతిపై ఆయన 'ప్రజాశక్తి'కి ఎస్ఇ ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: జెజెఎం స్కీమ్ ముఖ్య ఉద్దేశం ఏమిటి?
జవాబు: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జలజీవన్ మిషన్ (జెజెఎం) పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల పరిధిలోని గ్రామాల్లో రక్షిత మంచినీటిని ప్రతి ఇంటికీ అందించాలనే లక్ష్యంతో దీనిని ప్రవేశపెట్టడం జరిగింది.

ప్రశ్న: ఈ స్కీమ్ ఎప్పటిలోపు పూర్తి చేయాలి?
జవాబు: వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి.

ప్రశ్న: జిల్లాలోని ఎన్ని గ్రామాలకు ఈ స్కీమ్ మంజూరైంది?
జవాబు: 432 గ్రామాలకు మంజూరైంది. ఇదే సంఖ్యలో వర్క్స్ కూడా పూర్తి చేయాల్సి ఉంది. ఈ స్కీమ్‌కు రూ.369 కోట్లు మంజూరయ్యాయి. కేంద్రం 50 శాతం, రాష్ట్రం 50 శాతం చొప్పున నిధులు వెచ్చించాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఇంకా టెండర్లు పిలవాల్సిన వర్క్స్ ఎన్ని ఉంటాయి?
జవాబు: 295 వర్క్స్‌కు టెండర్లు (మిగతా 6లో)



రంజాన్ వేళలు

వారం		వేళలు
సోమవారం	ఇఫ్తార్	6.44
మంగళవారం	సహరి	4.38

గురుకుల బాలికల వసతి గృహంలోకి అగంతకులు

భయాందోళనలో విద్యార్థినులు : తల్లిదండ్రుల నిరసన



ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం వీరపనేని గూడెం గురుకుల బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు హాల్ చల్ చేయడం సంచలనం రేపింది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆదివారం పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందంటూ హాస్టల్ వార్డెన్‌పై మండిపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఆత్కూరు ఎస్ఐ సత్య శ్రీనివాస్ స్కూల్ వద్దకు వెళ్లి పరిస్థితిని వాకబు చేశారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గురుకుల పాఠశాలలోని బాలికల వసతి గృహంలోకి రాత్రి సమయంలో బిల్డింగ్ పైకి తాళ్లు సాయంతో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ప్రవేశించారు. గృహంలో నిద్రిస్తున్న బాలికలు వారిని చూసి భయంతో కేకలు వేశారు. హాస్టల్ వార్డెన్, సిబ్బంది రావడంతో సదరు వ్యక్తులు పారిపోయారు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు గురకుల పాఠశాల వసతి గృహానికి చేరుకుని ఆందోళన చేశారు. ఆడపిల్లల రక్షణపై వసతి గృహం సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని నిలదీశారు. ఆడపిల్లల హాస్టల్‌లోకి కుర్రాళ్ళు రావటంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొంతకాలంగా ఆడపిల్లలతో బాత్రూంలు కడిగిస్తున్నారని, మరుగుదొడ్లు క్లీన్ చేయిస్తున్నారని కొంతమంది తల్లిదండ్రులు మండిపడ్డారు. చదువు కోసం ఇక్కడకు పంపితే పనులు చేయిస్తారా? అని (మిగతా 6లో)

నేడు ఇఫ్తార్ విందుకు సిఎం రాక

విద్యాధరపురంలో ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్, సిపి

ప్రజాశక్తి-భవానీపురం, విజయవాడ: విజయవాడ విద్యాధరపురం ఆర్టీసీ బస్ డిపో వద్ద గల లేబర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన స్థలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా ఆదివారం పరిశీలించారు. ఇఫ్తార్ విందు సందర్భంగా సోమవారం సాయంత్రం 4 నుండి రాత్రి 7 గంటల వరకు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు సిపి తెలిపారు. జోజినగర్ జంక్షన్ నుండి సితార సెంటర్ వరకు, సితార సెంటర్ నుండి (మిగతా 6లో)



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిపి కాంతిరాణా టాటా

షార్ట్‌సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ షాపు దగ్ధం

● 10 లక్షల ఆస్తి అగ్నికి ఆహుతి



ప్రజాశక్తి-కంచికచర్ల : స్థానిక జుజ్జూరు రోడ్డులో ఓ ఎలక్ట్రికల్ షాపులో ప్రమాద వశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి షాపు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో షాపులో గల సుమారు 10 లక్షల రూపాయల విలువ చేసే కరెంట్ సామానులు, ప్లాస్టిక్ పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆదివారం ఉదయం జుజ్జూరు రోడ్డులో గల శ్రీ జగదాంబ ఎలక్ట్రికల్స్ అండ్ శానిటరీ షాపు తెరిచిన కొద్దిసేపటికే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయింది. సిబ్బంది తేరుకునేలోపే షాపులో ఉన్న వైర్ కాయల్స్, ప్లాస్టిక్ సామానులు, పైపులు మొత్తం దగ్ధమయ్యాయి. స్థానిక ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా, ఫైర్ ఇంజన్ వచ్చేలోపే షాపులో సామాను పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఇతర షాపులకు తాకకుండా అదుపు చేశారు. ఇటీవలే కంచికచర్ల కు చెందిన ఎలక్ట్రికల్ కార్మికుడు అప్పుచేసి మరీ స్వంతంగా షాపు పెట్టుకున్నాడు. ఇప్పుడిప్పుడే వ్యాపారం అందుకుంటున్న సమయం లో షార్ట్ సర్క్యూట్ కు షాపు పూర్తిగా దగ్ధమౌటంతో బాధితుడు లబోదిబో మంటున్నాడు. స్థానిక ఎస్సై సుబ్రహ్మణ్యం, ఫైర్ సిబ్బంది ఈ సంఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కందుకూరి వీరేశలింగం పంతులు 175 జయంతి ఆదివారం పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీరేశలింగం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రసమయి సాహితి సమితి రాష్ట్ర అధ్యక్షుడు కవిరత్న దోసపాటి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం ఆనాటి సామాజిక వ్యవస్థ పై తిరుగుబాటు చేసి సంఘంలోని దురాచారాలపై ఎనలేని పోరాటం చేసారని, స్త్రీ పునర్వి వాహాలను జరిపించి, బాలికలకు ప్రత్యేక పాఠశాలలు నెల కొల్పారన్నారు. విశ్రాంత ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్ మేనేజర్ కొడాలి బాలగంగాధర తిలక్ మాట్లాడుతూ వీరేశలింగం పంతులు జీవితం మనందరికీ ఆదర్శం కావాలనీ నేటి యువకులు దురాచారాలపై పోరాటం చేయాలని, సంఘాన్ని సంస్కరించే గొప్పవారిగా నేటి యువకులు ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదువుకుంటూ ఎండోమెంట్ శాఖలో ఈ ఓ గా ఉద్యోగం సంపాదించిన కటికల నివేదిత్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి శ్రీమతి. ఆలేటి ప్రభ, సిబ్బంది శ్యామల, రాజశేఖర్, విజయ్,.సతీష్, రాము, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక సాయిబాబా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సంస్కర్త, రచయిత కందుకూరి వీరేశలింగం పంతులు గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరు అనేక రచనలు చేసి ప్రజల్లో చైతన్యం తెచ్చిన విషయాన్ని వివరించారు. అదేవిధంగా బాల్య వివాహాలు, సతీసహగమనం, వరకట్నానికి వ్యతిరేకంగా పోరాడి, స్త్రీల విద్య ,వితంతువుల పునర్వివాహం ప్రోత్సహించి, పలువురికి ఆదర్శప్రాయుడిగా నిలిచినట్లు వివరించారు. కార్యక్రమంలో ఉదయ్ శ్రీ సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.



జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : రాష్ట్రంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఇంటి ముంగిటకు తీసుకువచ్చి అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం ను ఆదరించాలని విజయవాడ రూరల్ ఎంపిటిసి పత్తిరవీంద్ర (నాని)కోరారు. నున్న గ్రామంలో ఆదివారం వైసిపి ఆధ్వర్యంలో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైసిపి అధ్యక్షుడు, పిఎసిఎస్ ఛైర్మన్ పొలారెడ్డి చంద్రారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ముంగటకే ప్రభుత్వ సేవలు తెచ్చిన ఘనత జగనన్నదేనని అన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కర పత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లు అంటించి విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ వార్డు సభ్యులు సుందరయ్య, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి ఆలయ భూములకు కౌలు వేలంపాటలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం లోని మాగల్లు గ్రామంలో వేంచేస్తున్న శ్రీ మదన గోపాల స్వామి ఆలయంలో ఈనెల 19వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు ఆలయానికి చెందిన భూములకు 38 ఎకరాల భూమికిటెండర్ కం కౌలు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. అలాగే దాములూరు కూడలి గ్రామంలో వేంచేసిన శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 20వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు సంగమేశ్వర స్వామి ఆలయ చెందిన దాములూరు గ్రామంలోని57.81 సెంట్లభూములకు టెండర్ కం కౌలు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా మదన గోపాల స్వామి ఆలయం, సంగమేశ్వర స్వామి ఆలయా లలో జరిగే టెండర్ కం కౌలు బహిరంగ వేలం పాటలో ఆసక్తిగల రైతులు పాల్గొనాలని ఈవో వాసిరెడ్డి భూపాల్ తెలిపారు.

వైద్య నిపుణుల అవగాహనా సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు వి కన్వెన్షన్ హాల్‌లో తిరువూరు అమరావతి మల్టీ స్పెషాలిటీ, విజయవాడ రమేష్ ఆసుపత్రుల సౌజ న్యంతో ఆదివారం నిర్వహించిన వైద్య నిపుణుల అవగా హన సదస్సును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరువూరు అధ్యక్షులు శీలం చంద్రశే ఖరరెడ్డి, సభ్యులు పెనుబల్లి నాగే శ్వరరావులు, కె.సుభాష్ జ్యోతి ప్రజ్వ లన చేసి ప్రారంభించారు. ఈసంద ర్భంగా రమేష్ ఆసుపత్రి ఎండి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వైద్యరంగంలో వైద్య రంగంలో వస్తున్న మార్పులు, ఆధునిక వైద్య సేవలపై ఆయా విభాగాలకు చెందిన వైద్యుల చేత అవగాహన కల్పించేందుకు ఈసదస్సులు నిర్వహి స్తున్నట్లు వెల్లడించారు. గుండె పోటు వచ్చిన వ్యక్తికి సకాలంలో వైద్యం అంద జేస్తే అతని ప్రాణాలు కాపాడవచ్చు న్నారు. తెలుగు రాష్ట్రాల కు చెందిన డాక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు అమరావతి మల్టీ స్పెషాలిటీ ఆసుప త్రి ఛైర్మెన్ కోనేరు కష్ణన్ తెలిపారు.

బకెట్ బిర్యాని హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణంలోని భారత టాకీస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బకెట్ బిర్యాని హోటల్ ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగామ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ మస్తాన్, వైసీపీ నాయకులు కౌన్సిలర్ మారం అమరయ్య, ఖాలిక్ వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చల్లా బ్రహ్మేశ్వరరావు, మున్నా తదితరులు పాల్గొన్నారు. .

పోలంపల్లిలో మొక్కజొన్న చేను దగ్ధం



ప్రజాశక్తి వత్సవాయి : విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ అయి మొక్కజొన్న చేను కాలిపోయిన సంఘటన మండలంలోని పోలంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన అలసగాని వెంకటేశ్వర్లు మూడు ఎకరాలకు పైగా మొక్కజొన్న సాగు చేపట్టారు. కోత మిషన్‌తో కోపిద్దామనే ఆలోచనతో కండే ఎండ లేదని ఎండ పెడుతున్నారు. దీంతో ఆదివారం పొలాల్లో ఉన్న విద్యుత్ వైర్లు స్పార్క్ సర్క్యూట్ అయి మంటలు వచ్చి పొలాల్లో పడటంతో మొక్కజొన్న చేను మూడు ఎకరాలు కాలిపోయింది. సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలునష్టం వాటిలిందని రైతు వాపోయాడు. అదేవిధంగా ఒక పొలంలో ఉన్న అలవాల బాబు రెండు ఎకరాలు మొక్కజొన్న సాగుచేయగా 25 సెంట్లు సుమారు పూర్తిగా కాలిపోయింది సుమారు యాభై వేల రూపాయలు నష్టం వాటిలిందని ఆ రైతు వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సంచార చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలోని రథం సెంటర్ వద్ద విశ్వబ్రాహ్మణ సేవా సంఘం-శ్రీనివాస చారిటీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంచార చలివేంద్ర వాహనాన్ని శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ ప్రారంభించారు .ఈ సందర్భంగా మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ వేసవి తాపానికి ప్రజల దాహార్తి తీర్చడానికి విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంచార చలివేంద్ర వాహనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఉపయో గపడే విధంగా మంచి ఆలోచన చేసిన శ్రీనివాస చారిటీస్ సభ్యులను అభినందించి, సత్కరించారు. అనంతరం విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి సంబంధించిన పలు సేవా సంఘ సభ్యులు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ దష్టికి తీసుకురాగా .. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి, అభివద్ధికి కషి చేస్తున్నారని, చేతివత్తులు, కులవత్తులకు సంబంధించి సేవా సంఘం సభ్యులు చెప్పిన అంశాలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి మేలు జరిగే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, చల్లా బ్రహ్మం, విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, నాయకులు దేవు చంద్రశేఖర్, కటకం శ్రీనివాసాచారి, కో ఆప్షన్ సభ్యులు జాఫర్, బంగారు తాతారావు, అప్పాభక్తుల శివకేశవ రావు, పి శ్రీనివాసరావు, శనగపాటి జయలక్ష్మి, డా"మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ లో బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ బహుజన సేవాసమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ దళితులు.. బహుజనులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం అంబేద్కర్ పేరుతో రచించిన కుల నిర్మూలన పుస్తకాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం బహుజన సేవా సమితి విజ్ఞప్తి మేరకు నందిగామలో కాన్షీరాం విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు . అనంతరం పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ కు ఎంపికైన ముగ్గురు మహిళ అభ్యర్థులకు ప్రతిపాటి కుమార్ మాస్టర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు అందజేసిన మెమొంటో లను పంపిణీ చేశారు. బహుజన సేవాసమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, పౌర హక్కుల సంఘం అధ్యక్షులు సయ్యద్ ఖాసిం దళిత చైతన్య వేదిక అధ్యక్షులు కస్తకంటి సజ్జనరావు, సీనియర్ నాయకులు చల్లా బ్రహ్మం, పోపూరి సంగీతరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ జాఫర్, విశ్రాంత ఉద్యోగులు పిల్లి జయరాజు, ఆర్టిఐ హనుమంతరావు, బహుజన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

కెసిఆర్ పాలనను అంతమొందిస్తాం

● మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : తెలంగాణ రాష్ట్రం లో కేసిఆర్ కుటుంబ పాలనను అంతమొందించడమే తమ లక్ష్యమని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన తన అనుచరులతో కలిసి శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చెన్న కేశవ రావు ధర్మకర్తలు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజలు అనంతరం సత్కరించారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలానికి చెందిన నాయకులు వెంకట్రావు నిర్వహించిన ఫంక్షన్లకు హాజరు అయ్యారు. ఈసందర్భంగా విలేకరులతోమాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ప్రజల మనోభావాలను దష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో తన అడుగులు వేస్తుమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలనపై ప్రజలు విసుగెత్తిరని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో తన జెండా ఎగురుతుందని జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో స్థానిక దేశం పార్టీ నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు, ఆయన అనుచరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

'స్రవంతి'లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



బహుమతులు ఇస్తున్న కొమ్మినేని శ్రీనివాసరావు


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కషి చేయాలని, అలాగే మాతృ భాషతోపాటు ఆంగ్లభాషా పరిజ్ఞానం పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని సి.ఆర్. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్రవంతి హైస్కూల్లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది. గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కతిక ప్రదర్శనలు ఆహుతులందరినీ అలరించాయి. స్రవంతి అంటే గన్నవరం ప్రాంతంలో ఒక బ్రాండ్ అంబాసిడర్ గా గుర్తింపు పొందిందని వక్తలు కితాభించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ మండలి మాజీ సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు, విశ్రాంత ఆర్థిక ఉపన్యాసకులు గన్నె వెంకట్రావు, ప్రెస్ అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.వెంకట నారాయణ, ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు టి.ఎస్. ఆర్.కె.ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు, పి.బి. సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.రఘురాం వివిధ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేఎస్ జగదీశ్వరరావు, బివిఎస్ సుబ్బారావు, టీవీ ఉషారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఉయ్యూరు : దేవినేని ఆర్మీ లయన్ ఇంజనీర్. రావి సురేష్ బాబు ఆధ్వర్యంలో కంకిపాడు మండలం, ఈడుపుగల్లు గ్రామంలో 116వ ఉచిత మెగా వైద్య శిబిరంను గ్రామంలోని ఆనంద్ విహార్ అపార్ట్మెంట్ ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీపీ దేవినేని రాజా, గ్రామ సర్పంచ్ పందిపాటి ఇందిర పాల్గొని ఈ వైద్య శిబిరంను ప్రారంభం చేశారు. ఈ వైద్య శిబిరంలో 160మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశ్శారు. ప్రముఖ కార్పొరేట్ హాస్పిటల్స్ టాప్ స్టార్,మాక్సివిషన్ కంటి హాస్పిటల్,పర్ఫెక్ట్ డెంటల్ కేర్ ,సౌజన్యంతో బీపీ, షుగర్, ఈసీజీ, ఏకో, హార్ట్ చెకప్, ఆర్థోపెడిక్, దష్టిలోపాలు, దంత సమస్యలు,కీళ్ళనొప్పులు, చర్మ సమస్యలు, జనరల్ చెకప్,160మందికి మందులు, కళ్ళజోళ్ళు కన్సల్టేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో రావి. రాజేష్, సిహెచ్. వెంకటరెడ్డియా, యన్. శ్రీనివాసరావు, ఎం.ఉషారాణి పాల్గొన్నారు.

కుందేరులో 'జగనన్నే మా భవిష్యత్'

ప్రజాశక్తి-ఉయ్యూరు : కుందేరు గ్రామంలో" జగనన్నే మా భవిష్యత్ " మరియు" మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నందిపాటి బిందు మాధవి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట లక్ష్మీ, వరప్రసాద్ రెడ్డి, తాతినేని శ్రీ సూర్య కిషోర్ బాబు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు



ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉయ్యూరు : మానవ శరీరంలో అన్ని అవయవాలతో పాటు అత్యంత ప్రాముఖ్యత కలిగిన దంతాల సంరక్షణ పట్ల అలక్ష్యం తగదని నగరపంచాయతీ చైర్మన్ వి. సత్యనారాయణ అన్నా రు. స్థానిక రెయిన్ బో డెంటల్ కేర్ హాస్పిటల్ అధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా హాస్పిటల్ అధినేత డాక్టర్ షేక్ బాబా మాట్లాడుతూ సర్వ సాధారణంగా దంత సంరక్షణ పట్ల శ్రద్ధవహిం చరని, శరీరంలో అన్ని అవయవాలతో పాటు దంత ఆరోగ్యం కూడా ఎంతో అవసరమ న్నారు. ఈసందర్భంగా వందమందికి పైగా దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఆంజనేయులు, కుటుంబరాజు, ఖలీల్, సత్తార్, కలాం, సలీం, సత్యకిషోర్, కిషోర్, వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు నిత్యవసరాలు పంపిణీ



ప్రజాశక్తి-ఉయ్యూరు : పేదలకు తోచిన విధంగా సాయం చేయడం దైవకార్యమవుతుందని 17వ వార్డు కౌన్సి లర్ రాజు పాటి నాగేంద్రప్రసాద్ (చిన్ని), కో-ఆప్షన్ సభ్యుడు ఖలీల్ అన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని పదిమంది పేద ముస్లిం కుటుంబాలకు లయన్స్ క్లబ్ అధ్య క్షుడు, సత్యదేవ ఫైనాన్స్ అదినేత ఎస్. సత్యకిషోర్ తన తండ్రి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం బియ్యం నిత్యావసర సరుకులు, సేమియా ఆదివారం అందజేశారు. శివాలయం పాలక మండలి చైర్మన్ కుటుంబరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ అబు కలాం ఈకార్యక్రమ ంలో పాల్గొని లయన్స్ క్లబ్ ద్వారా సత్యకిషోర్ చేస్తున్న సేవలను అభినందించారు. క్లబ్ కోశాధికారి పూర కిషోర్కుమార్బీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సత్తార్, సలీం తదిత రులు పాల్గొన్నారు.


రంజాన్ తోఫా అందజేత

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం, సోదర సోదరీమణులు ఉపవాసాలు ఉండి సమాజంలోని పేదలకు దాన ధర్మాలు చేయటం ఎంతో గొప్ప విషయమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు పేర్కొన్నారు. విజయ వాడ రూరల్ మండలంలోని గొల్లపూడి లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం మహిళాలకు ఆదివారం రంజాన్ త్నో కానుకలు పంపిణీ చేశారు. ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. జి కె ప్రసాద్, సి హెచ్.శంకర్, ఎస్ఆర్కె ప్రసాద్, మన్నెం రవి, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

ఫల రాజం..మామిడి

- రసాలకు యమగిరాకీ
- మధుర ఫలం...తింటేనే సంపూర్ణ ఆరోగ్యం

మధుర మామిడి ఫలాలకు ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంతో ప్రసిద్ధి. అందులోనూ ఈ ప్రాంతంలోని పండ్ల తోటల విస్తీర్ణంలో 60 శాతానికి పైగా మామిడి తోటలే విస్తరించి ఉన్నాయి. ఏటేటా రాష్ట్రంలో 30 నుంచి 40 లక్షల టన్నుల మామిడి దిగుబడి వస్తుందని అంచనా. అందులోనూ ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలదే అగ్రభాగం. జిల్లాలో నూజివీడు నుంచి 55 శాతం మామిడి దిగుబడి అవుతుందంటే ఎంత మేర విస్తరించి ఉందో అర్థమవుతోంది. కృష్ణా, ఉభయ గోదావరి, విశాఖ, విజయనగరం, చిత్తూరు, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో మామిడి తోటలు విస్తరించినప్పటికీ నూజివీడు డివిజన్ ప్రాంతంలో పండే చిన్న, పెద్దరసాలతో పాటు హిమాయతీలకు జాతీయ, అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. ప్రధానంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో 1.70 లక్షల ఎకరాల్లో మామిడి సాగవుతోంది. ఒక్క నూజివీడు డివిజన్‌లోనే 85 వేల ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ మాసాంతం వరకూ మామిడి పంట అందుబాటులో ఉంటుంది. నూజివీడు ప్రాంతంలో రసాలతో పాటు బంగినపల్లి, ముంత మామిడి, తోతాపురి ఇతర జాతులు ఎక్కువుగా లభిస్తుంటాయి. డివిజన్‌లో చాట్రాయి, విస్సన్నపేట, రెడ్డిగూడెం, తిరువూరు, గంపలగూడెం, నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, బాపులపాడు, మైలవరం తదితర మండలాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్లో మామిడికాయలు వచ్చేశాయి. ఎండలు ముదురుతుండటంతో ఇక తోటల్లో కాయలు నిలిచే అవకాశం లేకుండా పోయింది. చెట్లపైనే కాయలు పండుతున్నాయి. ఇప్పటికే రసాల పండ్లు మార్కెట్లో హల్‌చల్ చేస్తున్నాయి. రైతు వద్ద పచ్చి మామిడి రూ.2 నుంచి రూ.5 వరకూ ధర పలుకుతోంది. వీటిని వ్యాపారులు కొనుగోలు చేసి మార్కెట్లో వివిధ సైజులను బట్టి డజను రూ.400 నుంచి రూ.500 ధరలకు విక్రయిస్తున్నారు. ఇక తీపి మామిడి కాయ రైతు వద్ద రూ.15 ఉండగా మార్కెట్లో రూ.50 నుంచి రూ.100కు వ్యాపారులు విక్రయిస్తున్నారు. బంగినిపల్లి పండ్లు కూడా మార్కెట్లోకి వచ్చేశాయి. అవి కూడా వినియోగదారులకు అందుబాటులో లేని ధరల్లో ఉన్నాయి. డజను రూ.400 నుంచి రూ.450 వరకూ విక్రయిస్తున్నారు. ఇక పచ్చడి మామిడికి యమ గిరాకీ ఉంది. రైతు వద్ద రూ.5 కూడా పలకని మామిడి మార్కెట్లో మాత్రం రూ.10 నుంచి రూ.15కు విక్రయిస్తున్నారు. కొందరు తోతోపురి మామిడిని తక్కువ ధరకు కొనుగోలు చేసి తాత్కాలికంగా పచ్చళ్లు పట్టుకుంటున్నారు.



మధుర ఫల రాజం 'మామిడి'.

అదో అమృత భాండం. ఎన్నో దివ్య ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. ఏటేటా వేసవిలో లభించే మామిడి రకాలు, కాయలు, పండ్లు తింటే ఎంతో మధురంగా ఉంటాయి. వేసవిలో వచ్చే వడదెబ్బ నుంచి మామిడి కాపాడుతుంది. జీర్ణ శక్తి మెరుగవుతుంది. వంట్లో ఉండే చెడు దోషాలు పోతాయి. ఆరోగ్యానికి దోహదపడే గుణాలెన్నో మామిడిలో ఉన్నాయి. రాష్ట్రంలో చిత్తూరు జిల్లా తర్వాత కృష్ణాజిల్లాలోనే మామిడి తోటలు అత్యధికంగా సాగవుతున్నాయి. జిల్లావ్యాప్తంగా దాదాపు 1.70 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. నూజివీడు పేరు ప్రపంచ దేశాల్లో వ్యాపించ డానికి మామిడి కారణంగా చెప్పక తప్పదు. నూజివీడు మెట్ట ప్రాంతంలో 60 శాతం మంది రైతులు మామిడి పంటను ప్రధాన సాగుగా చేపడుతున్నారు. రాష్ట్రంలో ఏటేటా 30 నుంచి 40 లక్షల టన్నుల మామిడి దిగుబడి వస్తుందని అంచనా. అందులో కృష్ణాజిల్లాదే అగ్రభాగం. జిల్లాలో నూజివీడు నుంచి 60 శాతం మామిడి దిగుబడి అవుతుందంటే ఎంత మేర విస్తరించి ఉందో అర్థమవుతోంది. ఒక్క నూజివీడు డివిజన్‌లోనే 85 వేల ఎకరాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. నూజివీడు డివిజన్ ప్రాంతంలో పండే చిన్న, పెద్ద రసాలతో పాటు హిమాయతీలకు జాతీయ అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. నూజివీడు ప్రాంతంలో రసాలతో పాటు బంగినపల్లి, ముంత మామిడి, తోతాపురి ఇతర జాతులు ఎక్కువుగా లభిస్తున్నాయి. నూజివీడు డివిజన్‌లో చాట్రాయి, విస్సన్నపేట, రెడ్డిగూడెం, తిరువూరు, గంపలగూడెం, నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, బాపులపాడు, మైలవరం తదితర మండలాల్లో మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. ఈ ఏడాది మామిడి తోటలు పూత తక్కువగా వచ్చాయి. తోటల్లో సగానికి సగం చెట్టు మాత్రమే కాపు కాశాయి. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా మామిడికోతలు జరుగుతున్నాయి. మార్కెట్లోకి పెద్దఎత్తున మామిడి పండ్లు వచ్చాయి. నోరూరించే మామిడిపండ్లు తినని వారు ఉండరంటే ఆశ్చర్యం కలుగకమానదు.

మధుర ఫలం..పండంతా దివ్య ఔషధాల గని

మామిడిని గురించి ఎంత చెప్పినా అది తక్కువే! ఒక్క మాటలో భారతదేశం గర్వించదగ్గ ఫలరాజం మామిడి అని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ పండు గురించి ఇంగ్లీషులో కనబడే 'ప్రైడ్ ఫ్రూట్ ఆఫ్ ఇండియా' కింగ్ ఆఫ్ ఇండియన్ ఫ్రూట్స్' లాంటి వాక్యాలు దీని గొప్పతనాన్ని



తెలియజేస్తాయి. మామిడి హిందువులకు చాలా పవిత్ర మైనది. ఇతర మతస్తులకూ అత్యంత ఉపయోగకరమైనది. వివిధ సంప్రదాయపు పండుగల్లో మామిడి కాయలను, ఆకులను, ఇతర భాగాలను శుభసూచికాలుగా వాడుతారు. పక్వానికి రాని మామిడి కాయలను ముక్కలుగా తరిగి తినొచ్చు. అయితే వీటిని తిన్న వెంటనే చన్నీళ్లు తాగకూడదు. ఇలాచేస్తే పచ్చిమామిడికాయలో ఉండే బంక వంటి పదార్థం గట్టిపడి గొంతులోని శ్లేష్మపు పొరలను ఇరిటేట్ చేస్తుంది. మామిడి రసంలో ఏదన్నా దోషం ఉంటే దానిని పాలతో పోగొట్ట వచ్చు. మామిడి రసం చాలా మంచి కాంబినేషన్. పెరిగే పిల్లలకు మామిడి రసంలో ఉండే పోషక పదార్థాలు, పాలలో ఉండే మాంసకృతులు కలిసి సంపూర్ణాహారంగా పనిచేస్తాయి. మామిడి రసం వల్ల విరేచనాలవు తాయనుకవడం అపోహ!. మామిడిపండులో ప్రేవులపైన దుష్ప్రభావం చూపే అంశాలేమీ లేవు. అయితే ఒక్కోసారి మామిడి పండ్లు విష పదార్థాలతో కలుషితమయ్యే అవకాశం ఉంది. మాగేసేటప్పుడు గాని, రసం తినేటప్పుడు గాని ఇలా జరిగేందుకు వీలుంది. ఇలాంటి కలుషిత పదార్థాల వల్లగాని, సూక్ష్మక్రిముల వల్లగాని సాధారణంగా విరేచనాలవు తుంటాయి. మామిడిపండ్లు తిన్న తర్వాత కొంతమందికి సెగ గడ్డలు వస్తుంటాయి. శరీరంలో దాగున్న వేడిని బయటకు తెచ్చే గుణం మామిడికి ఉందనడానికి ఇలా జరుగుతుంది. వేడి శరీర తత్వం ఉన్నవారు మామిడి పండ్లను పరిమితంగా తినడం మంచిది.

-యడవల్లి శ్రీనివాసరావు

మోడీని గద్దెదించుదాం...

- సిపిఎం, సిపిఐ ప్రచార సభలో నాయకులు




ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం కండ్రిక చివరి బస్ స్టాప్ వద్ద ప్రచార బేరి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి. హెచ్ బాబురావు, సి.పి.ఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా బడా పెట్టుబడిదారులకు అను కూలంగా వ్యవహరిస్తూ పజలపై భారాలు మోపుతున్నారన్నారు. బి.జె.పి అధికారంలోకి వచ్చినప్పుడు వంటగ్యాస్ 400 రూపాయలు ఉండేదని,కానీ నేడు 1200 రూపాయలకు చేరిందని నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేయటం కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చులు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పి మోసం చేసినా రాష్ట్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వా న్ని నిలదీయడం లేదని బి.జె.పి చెప్పు చేతల్లో వై.సి.పి ప్రభుత్వం నడుస్తూ చెత్త పన్ను, ఆస్తి పన్ను, కరెంటు చార్జీల పేరిట బారాలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె. దుర్గారావు, నగర కమిటీ సభ్యులు సి.హెచ్ శ్రీనివాస్, జి. ఝాన్సీరాణి, ఎస్కె పీరు సాహెబ్, జి. సుజాత నాయకులు పి. వెంకటరెడ్డి, ఎస్. కె. నిజాముద్దీన్, పి.సాంబిరెడ్డి, జి. రామాంజనేయులు, సి.పి.ఐ నగర కార్యవర్గ సభ్యులు లంకా దుర్గారావు, కె.వి భాస్కరరావు, బుట్టి రాయప్ప,పి. దుర్గాంబ, ఎల్. శివకుమార్, కె. రామరాజు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చందర్లపాడు :** సిపిఎం ఆధ్వర్యంలో చందర్లపాడు మండల కేంద్రంలో ప్రజా వ్యతిరేక బిజెపి విధానాలను నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చనుమోలు సైదులు మాట్లాడుతూ మోడీ, అమిత్ షా హటావో - దేశ్ క బచావో - బిజెపి మతోన్మాద, కార్పొరేట్ అనుకూల, ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణ విధానాలను తిప్పి కొట్టండని, రాజ్యాంగ ప్రజాస్వామిక హక్కులను కాపాడండని అన్నారు. రాష్ట్రంలో మూడు ప్రాంతీయ పార్టీలు రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి విధానాలను బలపరుస్తున్నాయని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలైన రాజధాని నిర్మాణం విశాఖ రైల్వే జోన్ కడప ఉక్కు ఫ్యాక్టరీ వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో , సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్, సందిపోగు లింగయ్య, షేక్ ఉద్దండు, తోట రామారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు :** మోడీ మోడీని గద్దె దించండి, దేశాన్ని కాపాడండి, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతి రేక, నిరంకుశ విధానాలపై సిపిఎం చేప ట్టిన ప్రచార భేరి కార్యక్రమాన్ని అపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం రాత్రి తిరువూరు సుందరయ్య కాలనీ లో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మోడీ నిరంకుశ పాలనపై ముద్రించిన కర పత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్ర మంలో సిపి ఎం పట్టణ కార్యదర్శి మేక ల నాగేంద్ర ప్రసాద్, నాయకులు ఎస్వీ. భద్రం, ఎం. ప్రభాకరరావు, ఎస్.వెంకటే శ్వర్లు, ఎం. చింతయ్య, సిహెచ్.సత్య నారాయణ, ఆకుల రవి, జాన్మియా, విష్ణు, ఇడు పులపాటి కష్ణ, కూరపాటి చార్లెస్, మాతంగి వెంకయ్య, దమ్మాల పాటి శివరామకష్ణ తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి-నందిగామ :** ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం నందిగామ 18 వ వార్డు డివిఆర్ కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సిపిఎం ప్రచార బేరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కట్టారు గోపాల్ సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల బతుకులు అగాధంలో జారిపోతున్నాయని కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. పేదలకు విద్యా వైద్యం అందనంత ఖరీదు అయిపోయి కార్పొరేట్ వ్యాపారంగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సైతం మోడీ ప్రభుత్వం అటకెక్కించిందన్నారు.మహిళలకు రక్షణ లేకపోగా దాడులు అత్యాచారాలు పెద్ద ఎత్తున పెరిగే అన్నారు.దళిత గిరిజన ప్రజల సంక్షేమానికి సామాజ న్యాయానికి దూరమైపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కుల విద్వేషం పెత్తందారితనం మనువాద శక్తుల అండతో పెట్రేగిపోతున్నాయని విమర్శించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపి నాయక్, హుస్సేన్ ,నాగరాజు, శ్రీనివాసరావు, పుల్లయ్య, రోశయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు. **విసన్నపేట :** విస్సన్నపేట స్థానిక సుందరయ్య భవనంలో వాల్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం అని దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మోడీ అమీషా నాయకత్వన ప్రజల మధ్య మతవిద్వేషాలు రేపుతూ మరోవైపు ప్రధాని అంబానీ లాంటి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞాన రత్నం సిపిఎం మండల కమిటీ సభ్యులు పులి బల్లఏడుకొండలు శ్రీనివాసరావు శ్రీరాములు హర్ష సతీష్ గంగాధర్ పాల్గొన్నారు



విసన్నపేటలో...



చందర్లపాడులో...



నందిగామలో...



తిరువూరులో...



జెవివి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి -తిరువూరు : జనవిజ్ఞాన వేదిక తిరువూరు శాఖ ఆధ్వర్యంలో తిరువూరు నాగార్జున ఉన్నత పాఠశాలలో ఆదివా రం బిపి, షుగర్ రోగులకు నిర్వహించి న వైద్య శిబిరానికి విజయవాడ రమేష్ ఆసుపత్రి ఎండి, కార్డియాలజిస్ట్ డాక్టర్ రమేష్ సందర్శించారు. ఈసం దర్భంగా హాజరైన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 1100 మంది రోగులకు ఆయన ఆరోగ్య సూత్రాలు వివరించారు. ఉప్పు, పంచదార వా డకాన్ని పూర్తిగా మానేయాలని, మందులు క్రమంగా వాడటంతో పాటు శారీరక శ్రమ కూడా చేయాలని తెలిపారు. సరైన ఆహార నియమాలు పాటించటం ద్వారానే బి.పి, షుగర్ అదుపులో ఉంచుకోగలరని పేర్కొన్నా రు.10 సంవత్సరాలుగా ఈవైద్య శిబి రాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులను రమేష్ అభినందించారు. ఈకార్యక్రమంలో వైద్యులు వి.రవీంద్ర, రాజేశ్వరి, సత్య తేజ, రాఘవరావు, మెడికో నేతాజీ, వాహినీ ఇంజ నీరింగ్ కళాశాలకు చెందిన 70 మంది ఎన్ఎస్ఎస్ పాల్గొన్నారు.



నారికంపాడు రూట్లో ఆర్టీసీ సర్వీసులు పెంచాలని వినతి

ప్రజాశక్తి - గంపలగూడెం : తిరువూరు వయా గంపల గూడెం నారికిమ్‌పాడు మీదగా విజయవాడకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు తగిన స్థాయిలో లేనందున ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడకు తిరువూరు డిపో అధికారులు సర్వీసులు పెంచాలని ప్రజల కోరుతున్నారు. ఉదయం 10 తర్వాత తిరిగి నాలుగు గంటల వరకు ఏ ఒక్క సర్వీసు లేనందున ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. అధిక ఖర్చుతో ప్రయాణించడానికి సిద్ధమైనప్పటికీ సరైన సమయానికి ఆటోలు కూడా తిరగడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. తిరువూరు నుండి గంపలగూడెం నారికిమ్‌పాడు మీదగా విజయవాడకు నేరుగా సర్వీసులు లేకపోయినప్పటికీ కనీసం మైలవరం వరకైనా అదనపు సర్వీసులు నడిపినట్లయితే ప్రజలకు అసౌకర్యం కలగదని చెబుతున్నారు. తిరువూరు డిపో అధికారులు ప్రయాణికుల కష్టాలను దష్టిలో పెట్టుకొని10 తర్వాత కనీసం రెండు సమయాల్లో నైనా బస్సు సర్వీసును ఏర్పాటు చేసి ప్రజలకు ప్రయాణికులకు న్యాయం చేయాలని కోరుచున్నారు. సదరు విషయమై తిరువూరు డిపో మేనేజర్ ఏ వేణును సంప్రదించగా, ఇప్పటికే కొత్తపల్లి మీదగా విజయవాడకు బస్ సర్వీసు పురాతపూర్వకంగా అడిగారని, రూట్ వెరిఫికేషన్ అయిందని తెలిపారు. డిపోలో బస్సుల కొరత ఉందని, గంపలగూడెం నుండి ప్రయాణికులు మెమోరాండం ఇచ్చినట్లయితే తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భముగా స్థానిక క్రిస్టియన్ పేట క్రికెట్ గ్రౌండ్ లో రెండు రోజులు ఇన్విటేషన్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఆదివారం ఫైనల్లో గెలిసిన జై భీమ్ క్రికెట్ టీం కు ప్రధమ బహుమతి 3000రూపాయలు అలాగే ట్రోఫీ ని అందజేస్తున్న వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి అన్ని రకాల క్రీడాలను ప్రోత్సహిస్తున్నారన్నారు.

గయాజుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - భవానీపురం : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం సాయంత్రం భవానీపురంలోని మసీదే రజా వీధిలోని మసీదు వద్ద వేలాది మంది ముస్లిం సోదరులకు 'ఐజా గ్రూప్ చైర్మన్', జనసేన నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఐజా గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా క్రమం తప్పకుండా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్నామన్నారు. ఈ ఇఫ్తార్ విందులో సుమారు 15 వేల మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో నిష్టగా అల్లాహ్‌ను ప్రార్థించిన అనంతరం వారికి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం తన అదష్టంగా భావిస్తున్నట్లు ఐజా చెప్పారు. రాష్ట్ర అధికార ప్రతినిధి అబ్దుల్ నయీబ్ కమాల్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. కాగా ఇఫ్తార్ విందు సందర్భంగా ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొని ఐజాను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు జనసేన పార్టీ నాయకులు, అభిమానులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు



మాట్లాడుతున్న గయాజుద్దీన్

అన్వర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నియోజకవర్గ పర్యటనలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని నెట్టెం రఘురాం నివాసంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ సయ్యద్ అన్వర్ ను తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి దేవినేని ఉమా అభినందించారు. తనపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధి బాధ్యతలు అప్పగించిన తెలుగుదేశం పార్టీ పెద్దలకు అన్వర్ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కొరకు రాబోయే రోజుల్లో పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కషి చేస్తానని ఈ సందర్భంగా అన్వర్ తెలిపారు.

దప్పు కళాకారుల సమస్యలపై పోరాటం

నిమ్మాది ఏడుకొండలు సంస్మరణ సభలో వై.నరసింహారావు

ప్రజాశక్తి-ఉయ్యూరు

జిల్లాలోని దప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇప్పించేంతవరకూ అవిశ్రాంతంగా నిమ్మాది ఏడుకొండలు పోరాడారని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు కొనియాడారు. ఆదర్శ కమ్యూనిస్టు, దప్పు కళాకారుల సంఘం నాయకుడు కీర్తిశేషులు నిమ్మాది ఏడుకొండలు సంస్మరణ సభ ఉయ్యూరు దళితవాడలోని ఆయన ఇంటి ఆవరణలో ఆదివారం జరిగింది. సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్ అధ్యక్షతన జరిగిన సభలో వై.నరసింహారావు మాట్లాడారు. ఎలాంటి ఆదరణలేని జిల్లాలో పేద దప్పు కళాకారుల సమస్యలపై నిరంతరం అనేక మండలాల్లో పర్యటించి వారి సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించారన్నారు. వందలాది మంది పేద దప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరయ్యేలా కృషిచేశారన్నారు. తద్వారా వారికి పింఛన్లు సైతం మంజూరయ్యాయన్నారు. వారి సమస్యలపై నికరంగా నిలబడి పనిచేశారన్నారు. సమాజంలో నేటికీ ఇంకా పేదరికంలోనే మగ్గుతున్న చర్మకారుల సమస్యలను గుర్తించి వాటిపై ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతుగా కృషిచేశారన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు చేపట్టారన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ అణగారిన



మాట్లాడుతున్న వై.నరసింహారావు

వర్గాలైన దళితులపై జరుగుతున్న హత్యలు, దాడులు, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిమ్మాది ఏడుకొండలు ఆందోళనలు నిర్వహించారని గుర్తుచేశారు. దళితుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేసేవారన్నారు. భవన నిర్మాణ రంగం కార్మికుల సమస్యలపైన కూడా పోరాటాలు చేశారన్నారు. వారికి కూడా గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా కృషిచేశారన్నారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోసూరి శివ నాగేంద్రం మాట్లాడుతూ ఉయ్యూరు పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు వచ్చే విధంగా తోడ్పాటును అందించారన్నారు. సోషలిజం ద్వారానే సమసమాజ స్థాపన జరుగుతుందనే ఆశయానికి కట్టుబడి తుదిశ్వాస విడిచే వరకూ ఎంఱ్రజెండా నీడలోనే ఉన్నారన్నారు. ఆయన బాటలోనే కొండా సతీమణి, కుమార్తెలు పార్టీ రాష్ట్ర, జిల్లా మండల కమిటీల పిలుపుమేరకు అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. కుమారుడు గోపాల్ జిల్లా కెవిపిఎస్ బాధ్యతలు చేపట్టారన్నారు. చిన్న వయసులోనే క్యాన్సర్ మహమ్మారి సోకినా అధైర్య పడకుండా తన కుటుంబానికి ధైర్యం చెప్తూ చివరకు కొండా చనిపోవటం ఉయ్యూరు ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి వీరమాచనేని జ్యోతి మాట్లాడుతూ నిమ్మాది కొండా స్ఫూర్తితో రాబోయేకాలంలో పోరాటాలు చేస్తామన్నారు. నిమ్మాది కొండలు స్మారక స్థూపం దగ్గర వై.నరసింహారావు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏడుకొండలు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు కంభం కొండబాబు, ప్రభుదాసు, సిఐటియు జిల్లా నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, సజ్జా బాలగంగాధర్ తిలక్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి, భవన నిర్మాణ సంఘం నాయకులు ఇస్మాయిల్, సిపిఎం తోట్లవల్లూరు మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉషారామలో హీరో అఖిల్ సందడి

ప్రజాశక్తి- గన్నవరం (ఉంగుటూరు)

ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల హీరో అక్కినేని అఖిల్ ఆదివారం సందడి చేశారు.


రామబ్రహ్మంతో మాట్లాడుతున్న అఖిల్

హైదరాబాద్ నుంచి ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకున్న హీరో అఖిల్ కు నిర్మాత, కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం, డైరక్టర్,ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. నూతనంగా నిర్మిస్తున్న ఏజెంట్ చిత్రం ఈనెల 28న విడుదల కాబోతున్న సందర్భంగా సినిమా ప్రచారంలో భాగంగా హీరో అఖిల్, నిర్మాత సుంకర రాంబ్రహ్మం ఉషారామా ఇంజినీరింగ్ విద్యార్థులతో కలిసి కాసేపు సరదగా మచ్చుడించారు. కార్యక్రమం అనంతరం విజయవాడ బయలుదేరి వెళ్లారు.

కొండాలమ్మ ఆలయానికి యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ



అమ్మ వారిని ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 18 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులను తీర్చుకున్నారని పేర్కొన్నారు. యాత్రికులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ శేషం గోపి తెలిపారు.

మచిలీపట్నం టిడిపి పరిశీలకుడిగా ప్రసాద్ గౌడ్

ప్రజాశక్తి-కక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా మచిలీపట్నం అసెంబ్లీ నియోజవర్గ టిడిపి పరిశీలకునిగా రాష్ట్ర పార్టీ కార్యనిర్వాక కార్యదర్శిగా ఉన్న లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ని నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు నియామక పత్రాలు అందజేశారు. మచిలీపట్నం నియోజకవర్గానికి మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఇన్చార్జిగా ఉన్నారు. లుక్కా మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రుడు. బిసి కుల సంఘాలకు నాయకత్వం వహించారు. తెలుగుదేశం పార్టీలో ఎన్నో పదవులు నిర్వహించిన సీనియర్ నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుతం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.2019 ఎన్నికల్లో



[illegible] నియోజకవర్గానికి ఎన్నికల పరిశీలకులుగా పనిచేశారు. ఈ సందర్భంగా లుక్కా సాయిరాం మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం రాబోయే ఎన్నికల్లో మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలో పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ఎప్పటికప్పుడు కేంద్ర పార్టీ కార్యాలయానికి సమాచారం ఇస్తూ, పార్టీ బలోపేతానికి, విజయానికి కషి చేస్తానని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తనకు ఈ భాధ్యతను అప్పగించినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడు,పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఐదో రోజుకు చేరిన జనసేన రిలే దీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ కోడూరు ప్రధాన రహదారిని వెంటనే నిర్మించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరుతూ అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఆదివారం ఈ దీక్షలో చల్లపల్లి మండలానికి చెందిన జనసైనికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వేణుగోపాలరావు, చూడగం విమల్ కృష్ణ, లంకె యుగంధర్, వాసు నాంచారయ్య నాయుడు, ఉస్మాన్ షరీఫ్, పద్యాల వెంకట ప్రసాద్, కనగాల వెంకటేశ్వరరావు, మునిపల్లి శ్రీలక్ష్మి, గుడివాడ శేషుబాబు, మర్రి గంగయ్య, పోషణ గోపాల్, రాజనాల వీరబాబు, చెన్నగిరి సత్యనారాయణ, మత్తి అజయ్, మా ఊరి కృష్ణయ్య, మండలి రాంగోపాల్, బాదర్ల లోలాక్షుడు, యక్కటి నాగరాజు, బొప్పన పథ్వి, బచ్చు ప్రశాంత్ పాల్గొన్నారు


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కొడాలి నాని

సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత : కొడాలి నాని

ప్రజాశక్తి - గుడివాడ

గుడివాడ 23వ వార్డు సత్యనారాయణ పురంలో ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో రెండోరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం జరిగింది. అధికార యంత్రాంగంతో కలిసి ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే నాని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మహిళలు హారతులతో వీధి వీధినా ఎమ్మెల్యే కొడాలి నానికు స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి, సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇస్తూ ఎమ్మెల్యే కొడాలి నాని తక్షణ చర్యలు తీసుకోవడంతో, హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ప్రజల మరిన్ని అవసరాలను గుర్తించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వినూత్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. గుడివాడలో పెద్ద ఎత్తున జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, కుటిల రాజకీయాలకు తెరలేపాయని ఆయన అన్నారు. భగవంతుడు ఆశీస్సులు, ప్రజల మద్దతు ఉన్నంతకాలం ఎవరెన్ని కుట్రలు చేసినా వాటిని పటాపంచలు చేస్తానని ఎమ్మెల్యే కొడాలి నాని పునరుద్ఘాటించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ,పార్టీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, కమిషనర్ వడ్లాది మురళీకష్ణ, తాసిల్దార్ కే.ఆంజనేయులు,అసిస్టెంట్ కమిషనర్ రంగారావు,మండలి హనుమంతరావు, పాలేటి చంటి, జిల్లా రఘుబాబు, ఆగస్త్యరాజు కష్ణమోహన్, చుండూరి శేఖర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, దారం ఏడుకొండలు, తోట రాజేష్, క్రేన్ బాబీ, ప్రభుత్వ శాఖల అధికారులు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

కార్మికులకు రాగిజావ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్యకార్మికులకు రాగిజావ శనివారం పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వర రావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ వాకర్స్అసోసియేషన్ చేస్తున్న మంచి కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడూ వుంటుందని తెలిపారు. గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. చంద్ర శేఖర రావు, గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిరువీధి వెంకయ్య, విక్టర్ బాబు, శ్రీనివాసరావు, గూడపాటి రామ్ బాబు , అనిల్ వెంకటరావు, భాను ప్రకాష్ రెడ్డి, రాజు మాస్టర్ ,టెలిఫోన్ సుబ్బారావు పాల్గొన్నారు.



గన్నవరంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ పంపిణీ కేంద్రం నిర్వహించారు. జాతీయ రహదారిపై వెళ్తున్న ప్రయాణికులకు మజ్జిగ అందజేశారు. వేసవి ఎండలను తట్టుకునేందుకు మజ్జిగ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వాకర్లు, పెద్దలు పాల్గొన్నారు.


రాగి జావ పంపిణీచేస్తున్న సర్పంచ్ సౌజన్య, నాగేశ్వరరావు

సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం : కలెక్టర్



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

సమాజాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర అని సామాజిక సమస్యలను పరిష్కారంలో లైన్స్ లియోలు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు కోరారు. స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం లయన్స్ ఇంటర్‌నేషన్ డిస్ట్రిక్ట్ 316Gి ఆధ్వర్యంలో నిర్వహించిన లియో డిస్ట్రిక్ట్ ఫార్మేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో యువ శక్తిని మించినది లేదన్నారు. యువత విద్యార్థి దశ నుండే సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజానికి సేవ చేయడం గొప్పతనంగా భావించాలన్నారు. సామాజిక సేవలలో పేద ధనిక వర్గాల తారతమ్యం ఉండదన్నారు. నానాటికి పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వలన నేటి యువత పెడమార్గాలను అనుసరించడం శోచనీయమన్నారు. యువత సన్మార్గంలో నడిపించేందుకు సేవా భావం దోహదపడుతుందన్నారు. పర్యావరణం, విద్య, వైద్య రంగాలను ప్రధానాంశాలుగా తీసుకుని ఆయా రంగాలలో సూక్ష్మ స్థాయిలో ఆలోచించి సామాజిక పరమైన సేవలందించడం ద్వారా ప్రజలకు మేలు చేసేందుకు యువత కృషి చేయాలన్నారు. లియో అనేది సింహానికి అర్థం సూచిస్తుందని సింహ ఏవిధంగా ఒత్తిడిని తట్టుకుని పోరాట పటిమను చూపిస్తుందో లయన్స్ లియోను కూడా అదే మార్గాన్ని అనుసరించి అటుపోటులను ఎదుర్కొని సామాజిక అభివృద్ధికి దోహదపడలాన్నారు. సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు లయన్స్ లియోను కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థలు ప్రజా ప్రతినిధులు సహకారంతో నిర్వహించే సామాజిక సేవ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఇందుకు కృషి చేస్తే లియో సభ్యులకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి. దామర్ల శ్రీ శాంతి మాట్లాడుతూ లైన్స్ డిస్ట్రిక్ట్ పరిధిలో 14 క్లబుల ద్వారా 240 మంది లియో సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. నాయకత్వం, అనుభవం, అవకాశం వంటి అంశాలపై లియో సభ్యులు అవగాహన కల్పించడం ద్వారా ఉత్తమ లక్షణాలను కల్పిస్తామన్నారు. సామాజానికి తిరిగి ఇచ్చేందుకు అనేక మార్గాలు ఉన్నయన్నారు. లియో క్లబులను ఎంచుకోవడం ద్వారా విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు ఏర్పాడతాయన్నారు. లయన్స్ ఇంటర్‌నేషన్ ఆధ్వర్యంలో లియో యువత సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించి సమాజాభివృద్ధికి దోహదపడలన్నదే తమ లక్ష్యమని ఆమె తెలిపారు. అనంతరం లియో డిస్ట్రిక్ట్ ఫార్మేషన్ ఏర్పాటు చేసి లియో సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు లైన్ అంబటి మధుమోహన్‌కృష్ణ, లక్ష్మ పద్మజ, ప్రభాకర్‌రావు ఏ‌ఆర్‌కె చౌదరి, శంకర్‌గుప్తా, పర్వతనేని శుభాష్‌బాబు, దామర్ల శ్రీనివాస్‌రావు, ఇన్‌ఫ్యాక్టు ట్రైనర్ గంప నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు

మధు వర్ధంతి సభలో గుర్రం విజయకుమార్

ప్రజాశక్తి-విజయవాడ: కేంద్రంలోని మోడీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ఐక్యపోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ (ఎం-ఎల్) కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయకుమార్ అన్నారు. సిపిఐ (ఎం-ఎల్) కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు మధు రెండవ వర్ధంతి స్థానిక ఐఎంఎ హాలులో ఆదివారం జరిగింది. ముందుగా మధు చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా నాయకులు యు వీరబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ...మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత కుల మత వైషమ్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేటికీ దేశంలో 60 కోట్ల మంది దరిద్రులుగా, మరో 35 కోట్ల మంది నిరుపేదలుగా బతుకులీడుస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ఆమెరికాకు లొంగుబాటు ప్రదర్శిస్తూ దళారీలుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర నాయకులు యస్ ఝాన్సీ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బిజెపియేతర ప్రభుత్వాలపై బిజెపి ప్రభుత్వం దాడులు సాగిస్తుందని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలన్నీ అధికార బిజెపి ప్రభుత్వానికి జీ హుజూర్ అంటున్నాయన్నారు. బిజెపి మతతత్వ దాడులను పెంచుతూ, సనాతన సాంప్రదాయాలను ప్రజలపై రుద్దుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె కిషోర్‌బాబు, ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మొహంతి, తమిళనాడు రాష్ట్ర నాయకులు సుందర వినాయగం పాల్గొన్నారు.

డిఫెన్స్ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరిగే నేషనల్ డిఫెన్స్, నావల్ అకాడమీ, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాలను ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. నగరంలోని బిషప్ అజరయ్య పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే నేషనల్ డిఫెన్స్, నావల్ అకాడమీ పరీక్షలకు 1,226 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 869 మంది విద్యార్థులు హాజరయ్యారని, 357 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళ కళాశాల, కాకరపర్తి భావనారాయణ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలలో నేషనల్ డిఫెన్స్, నావల్ అకాడమీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల నిర్వహణకు 104 మంది ఇన్విజిలేటర్లు, 5 మంది లైజన్ ఆఫీసర్లు, 8 మంది అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించామన్నారు. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలను బిషప్ అజరయ్య మహిళ జూనియర్ కళాశాల, పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించినట్లు తెలిపారు. 70 మంది ఇన్విజిలేటర్లు, ఇద్దరు లైజన్ ఆఫీసర్లను నియమించామన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించేందుకు కృషి చేసిన అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ వెంట యుపిఎస్‌సి అసిస్టెంట్ డైరెక్టర్ పంకజ్ కుమార్, సెంట్రల్ తహశీల్దార్ వెన్నెల శ్రీను, సూర్యారావుపేట స్టేషన్ ఆఫీసర్ జి. ఫణీంద్ర ఉన్నారు.

రాష్ట్రంలో దారుణ పాలన : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలో వైసిపి పాలన దారుణంగా ఉందని జనసేన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ విమర్శించారు. ఆదివారం ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం 50వ డివిజన్ అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఒక చేత్తో రూపాయి ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు గుంజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల కనకారావు, మొబీనా, నరేష్, డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్, కొరగంజి వెంకటరమణ, బొమ్ము రాంబాబు , కోరకుల సురేష్, సిగనంశెట్టి రాము, మల్లెపు విజయలక్ష్మి , తిరుపతి అనూష తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పడిపోయిన 'మామిడి' ధరలు

మార్కెట్‌కు తీసుకువస్తే కనీసం రవాణా, కూలీ ఖర్చులు కూడా రాకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఎకరాకు రూ.50వేలు నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

గురుకుల బాలికల వసతి గృహంలోకి అగంతకులు

నిలదీశారు. రాత్రి వేళల్లో ఆకతాయిలు లోపలికి ప్రవేశించే పరిస్థితిని ఎందుకు కల్పించారని, ఇలాగైతే తమ పిల్లలకు రక్షణ ఎలా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ స్కూలులో టెస్ట్ పరీక్షలు ముగియడంతో బాలికలు గృహాలకు వెళ్ళిపోయారు. 9,8,7,6 తరగతులకు చెందిన బాలికలు ఉంటున్నారు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తల్లిదండ్రులు అంటున్నారు. బాలికల రక్షణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఐద్వా గన్నవరం డివిజన్ నాయకురాలు మల్లంపల్లి జయమ్మ డిమాండ్‌చేశారు.

హెచ్ఎం ఫిర్యాదుతో తనిఖీ చేశాం : సిఐ, ఎస్ఐ

బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ఒక గుర్తు తెలియని వ్యక్తి హాస్టల్ లోపలి ప్రవేశించారని హెచ్ఎం తమకు ఫిర్యాదుచేశారని హనుమాన్‌జంక్షన్ సిఐ నరసింహామూర్తి, ఆత్కూరు ఎస్ఐ సత్యశ్రీనివాస్ తెలిపారు. ఉదయం పాఠశాలకు వెళిల విచారణ జరిపామన్నారు. హాస్టల్‌లో పనిచేస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశామన్నారు.

రాత్రిపూట పహరాకు పోలీసు సిబ్బంది

ఉన్నతాధికారుల ఆదేశాల నిమిత్తం బాలికల రక్షణ కోసం ఒక మహిళా పోలీస్‌ను రాత్రి పహరాకు ఉంచుతున్నామని సిఐ, ఎస్ఐ తెలిపారు. ఒక హెడ్ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్‌తో గస్తీ ఏర్పాటు చేశామన్నారు. నైట్ రౌండ్స్ ఆఫీసర్ రాత్రి సమయంలో సదరు ఏరియాలో గస్తీ తిరగాల్సిందిగా ఆదేశించారన్నారు. పిల్లల రక్షణ విషయం లో తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

జెజెఎంతో ప్రతి ఇంటికీ మంచినీరు

పిలవాల్సి ఉంటుంది. ఈ మాసంలోనే ఆ ప్రక్రియ పూర్తి అవుతుంది.

ప్రశ్న: ఇప్పటి వరకు పూర్తి చేసిన వర్క్స్ ఎన్ని ఉంటాయి?

జవాబు: గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని 125 గ్రామాల పరిధిలో 125 వర్క్స్ పూర్తి అయ్యాయి. 29 శాతం కంప్లీట్ అయ్యాయి. వీటికి గతంలోనే రూ. 83.97 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.

ప్రశ్న: ఇప్పటి వరకు జరిగిన వర్క్స్‌కు ఎంత పేమెంట్ జమ చేశారు?

జవాబు: రూ.3i కోట్ల వరకు జమ చేయగా, మరో ఏడు కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఇంటింటికీ ఇప్పటి వరకు ట్యాప్స్ ఎన్ని పంపిణీ చేశారు?

జవాబు: ఇప్పటి వరకు 17,184 ట్యాప్‌లను పంపిణీ చేయగా, మరో 36,956 ట్యాప్‌లను పంపిణీ చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: స్కీమ్ పూర్తయితే నిర్వహణకయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలి?

జవాబు: గ్రామాల్లో మంచినీటి సరఫరాకయ్యే వ్యయాన్ని గ్రామ పంచాయతీలు భరించాల్సి ఉంటుంది. మంచినీటి సరఫరాకు ప్రతి గ్రామ పరిధిలో ఎంతెంత ఖర్చు అవుతుందో గ్రామ కమిటీలే నిర్ణయించి, రూ.20, 50, 100 చొప్పున నిర్వహణ ఖర్చును ప్రతి ఇంటి నుంచి వసూలు చేయడం జరుగుతుంది. ఎంత ఖర్చు అవుతుందో...అదే స్థాయిలో వసూలు చేస్తారు. చివరకు ప్రజలే భరించాల్సి ఉంటుంది.

నేడు ఇఫ్తార్ విందుకు సిఎం రాక



ఏర్పాట్లను పరిశీలిస్తున్న విఎంసి కమిషనర్

జోజినగర్ జంక్షన్ వరకు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు. గొల్లపూడి వై జంక్షన్ వైపు నుండి సితార, చిట్టినగర్ వైపుకు వచ్చే అన్ని వాహనాలు ఆట్కిన్‌సన్ స్కూల్ రోడ్డు, కబేళా వైపుకు మళ్లిస్తారు. చిట్టినగర్ వైపు నుండి గొల్లపూడి, హెచ్.బి.కాలనీ, ఊర్మిళానగర్ వెళ్లే వాహనాలను సితార జంక్షన్ వద్ద కుమ్మరిపాలెం వైపుకు, కబేళ వైపునకు మళ్లిస్తున్నట్లు సిపి తెలిపారు. విద్యాధరపురం బైపాస్ రోడ్డుకు ఇరువైపులా పారిశుధ్యాన్ని మెరుగుపరిచి అందంగా తీర్చిదిద్దాలని విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ ఆదేశించారు. వారధి దగ్గర నుండి విద్యాధరపురం బైపాస్ రోడ్డులోని స్టేడియం దాకా రోడ్ల పరిస్థితిని, ఆర్‌టిసి వర్క్ షాప్ రోడ్‌లో రోడ్డుకు ఇరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం కనిపించేలా ఏర్పాటు చేసిన మొక్కలను పరిశీలించారు.

ఉపాధి కూలీలకు పుట్టెడు కష్టాలు

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు పని దినాలు తగ్గిపోతున్నాయి. ఈ క్రమంలోనే ఉపాధి హామీ చట్టం ద్వారా కల్పిస్తున్న పనులు కూలీలకు కొంత మేర ఊరట ఇస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా 3, 15, 285 జాబ్ కార్డులున్నాయి. ఇంకా వేలాది దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఉపాధి అవసరాన్ని జాబ్ కార్డులు, దరఖాస్తులు తేటతెల్లం చేస్తున్నాయి. ఏడాదికి జాబ్ కార్డుకు 100 రోజులు పనులు కల్పించాలని చట్టం చెపుతున్నా ఆచరణలో సగటున 45 రోజులకు మించి పనులు ఇవ్వడం లేదు. జగనన్న హౌసింగ్ స్కీంలో గృహం నిర్మించుకున్న కుటుంబాలకు ఏడాది పాటు ఉపాధి పథకంలో కూలికి వెళ్లే అవకాశం లేకుండా పోతోంది.

ఉపాధిలో మరింత కోత

వ్యవసాయ పనులు లేని వేసవి రోజుల్లోనేఉపాధి పనులు ఎక్కువుగా జరుగుతాయి. 100 రోజుల్లో సగటున 45 రోజులకు మాత్రమే ప్రభుత్వం పని కల్పిస్తోంది. తాజాగా కేంద్రం ఒక పథకం ప్రకారం ఈ పనుల్లో మరింత కోత పెడుతోంది. ఏ వారంలో డిమాండ్ పనులను ఆదే వారం కూలీలు పూర్తి చేయాల్సి వస్తోంది. మండే వేసవి ఎండల్లో అనారోగ్యానికి గురై పనికి గైర్హాజరు అయితే ఆ పనులను కూలీ తర్వాత వారంలో ఉపయోగించుకునే అవకాశం లేకుండా తొలగించింది. దీంతో. కూలి పనుల్లో భారీగా కోత పడుతోంది. నిర్దేశించిన పని పూర్తి చేసుకుని కార్మికులు ఇళ్లకు వెళ్లే వేసులుబాటును తొలగించింది.

సౌకర్యాలు మృగ్యం..భారం కార్మికులపైనే

చట్ట ప్రకారం కార్మికులకు ఇవ్వాల్సిన సౌకర్యాలు మృగ్యమయ్యాయి వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలకు ఎండ దెబ్బ తగల కుండా టెంట్లు వేసి రక్షణ కల్పించాలి. అయితే ఎక్కడా అమలు కావడం లేదు. మెడికల్ ఫస్టయిడ్ కిట్లు అందుబాటులో లేవు. మంచినీరు సమకూర్చు కోవడానికి గతంలో ఒక్కో కార్మికునికి రోజుకి ఇచ్చే రూ 7.50 లను ఇవ్వకుండా నిలిపివేశారు. కూలీలు ఉపయోగించే పొలుగుకి రోజుకి రూ 15 , తట్టకి రూ 3 ఇవ్వాల్సి ఉన్నా ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధి పనులు చేసే క్రమంలో పొలుగు ఆరి సరిపించుకోవడానికి , తట్టల కొనుగోలుకు అయ్యే ఖర్చుల భారం మొత్తం కార్మికులే భరించాల్సివస్తోంది.

మస్తర్లకు చిక్కులు

ఉపాధి కూలీలకు హాజరు (మచ్చర్ల)విధానంలో మార్పులు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మ్యాన్యువల్ విధానాన్ని తొలగించి ఆన్లైన్ లోనే మస్తర్లు వేయాలనే నిబంధనలు పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో సెల్ సిగ్నల్స్ లేక పని ముగిసిన తర్వాత కూడా మస్తర్లు వేయడానికి కూలీలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.

పని భారం..కూలి స్వల్పం

తాజాగా రోజులో రెండు పూట్లా పనికి హాజరు కావాలనే నిబంధన విధించింది. కార్మికులపై పని భారం పెంచింది. జిఎస్టీ విధించటంతో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ నేపధ్యంలోనే రోజు కూలి రూ.600 ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. కేరళ రాష్ట్రంలో ఆ మేరకు కూలి అందిస్తున్నారు. అయితే ఇక్కడ మాత్రం రూ.272 మాత్రమే అందుతోంది.

కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

ఉపాధి పనుల క్షేత్రస్థాయి సందర్శనలో ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

మండుతున్న ఎండల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు కల్పించాలనీ, ప్రతిరోజు కనీస వేతనం రూ.600 చొప్పున చెల్లించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల పనిప్రదేశాలకు వెళ్లి వారు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు.

ప్రజాశక్తి-పెదపారుపూడి : ప్రస్తుత వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని మండుటెండల్లో పనులు చేస్తున్న ఉపాధి హామీ పథకం కార్మికుల రక్షణకు చర్యలు



పామర్రులో

తీసుకోవాలనీ, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలపై అధ్యయన యాత్రలో భాగంగా పామర్రు మండలంలోని జుజ్జువరం, పోలవరం గ్రామాల్లో వ్యకాస బృందం పర్యటించింది. జరుగుతున్న ఉపాధి హామీ పనులను నాయకులు పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వడగాల్పులు, మండుటెండలు విపరీతంగా ఉన్నా కానీ కనీసం మంచినీటి సౌకర్యం లేదనీ, టెంట్లు వంటివి ఏర్పాటుచేయటం లేదని కూలీలు వాపోయారు. సంవత్సరానికి 100 రోజులు పని దినాలకు బదులు గత సంవత్సరం గరిష్టంగా మూడు వారాలు మాత్రమే పనులు చూపించారని కూలీలు పేర్కొన్నారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు బాగా తగ్గిపోయిన కారణంగా కుటుంబ జీవనానికి ఆదాయం పడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు వాపోయారు. ఉపాధి హామీ పనులు కనీసం 200 రోజులు కల్పించాలనీ, పని ప్రదేశంలో గతంలో మాదిరిగా సౌకర్యాలు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శీలం ప్రకాశరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఏటేటా బడ్జెట్‌లో నిధులను తగ్గించివేస్తూ పథకాన్ని నిర్వీర్యం చేయటానికి పూనుకుందని విమర్శించారు. ప్రధాని మోదీ ప్రభుత్వ తీరు అప్రజాస్వామికంగా ఉందన్నారు. కేంద్రం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని డిమాండ్‌చేశారు. ఉపాధి హామీ కూలీలకు 200 పని దినాలు కల్పించాలనీ, కనీస వేతన చట్ట ప్రకారం



ఘంటసాలలో

రోజువారీ కూలిగా రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఉపాధి హామీ కూలీలను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఒడుగు గంగాధరప్రసాద్, ఎం.వి.రావు,కె.నాగేంద్ర,టి.నరేష్, బి.రాజేష్, కె.ఏడుకొండలు,ఎం.విల్సన్, కె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

200 రోజులు ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి



పమిడిముక్కలలో

హామీ పథకం ద్వారా కూలీలకు ఏడాదికి 200 పని దినాలు కల్పించాలనీ, రోజుకు రూ.600 కనీస వేతనం ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, సిఐటియు కృష్ణాజిల్లా ప్రధానకార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, ఎపి కౌలు రైతుసంఘం అధ్యక్షులు కోసూరి శివనాగేంద్రం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను కోరారు. ఉపాధి పథకం ద్వారా పనిచేస్తున్న కూలీల సమస్యలను తెలుసుకునేందుకుగాను పమిడిముక్కల మండలంలోని మంటాడ, గురజాడ తదితర గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకుల ప్రతినిధి బృందం ఆదివారం పర్యటించింది. ఈ సందర్భంగా నాయకులు కూలీలతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కూలి పనులు పూర్తిస్థాయిలో దొరకటం లేదనీ, కూలిడబ్బులు రూ.600 రావటం లేదని కూలీలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి కార్మికుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం త్వరలో పోరాటాలు చేయబోతున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయటానికి పూనుకుంటోందన్నారు. బడ్జెట్లో ఏటేటా నిధుల కేటాయింపులు తగ్గించటమే ఉదాహరణగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు బి.వేణుకుమారి, ప్రజా సంఘాల నాయకులు రాజులపాటి రామాంజనేయులు, తాళంకి నరేష్, కొండల బాబు, బంద్రపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా కొనసాగుతున్న సైకిల్ యాత్ర

ఘంటసాల : ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి, భూమి, ఇల్లు సాధనకై జరగనున్న పోరాటంలో భాగంగా నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర రెండోరోజు ఆదివారం ఘంటసాల మండలంలో నిర్వహించారు. ఈ సైకిల్ యాత్ర రెండో రోజు ఘంటసాల మండలం మల్లంపల్లి గ్రామంలో ప్రారంభించి ఘంటసాల, తాడేపల్లి, కొత్తపల్లి, కొడాలి, చిట్టూర్పు, వక్కలగడ్డ గ్రామాల మీదుగా ప్రచారం కొనసాగిస్తూ సాయంత్రానికి చల్లపల్లి చేరుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఆర్.రఘు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శీలం నారాయణరావు, యద్దనపూడి మధుసూదన్ రావు, పోలబత్తిన మోహన్ రావు, వాకా రామచంద్రరావు, మేడంకి వెంకటేశ్వరరావు, ఎండి.కరిముల్లా, కంచర్ల నాగరాజు, రాగోలు రామయ్య పాల్గొన్నారు..

ఘనంగా తెలుగు రంగస్థల దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

తెలుగు రంగ స్థల దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. పలువురు కళాకారులను వివిధ సంస్థల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. **గుడివాడ :** షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయలో తెలుగు భాషా వికాస సమితి



మచిలీపట్నంలో

ఆధ్వర్యంలో గాదె మోహన్ బాబు నేతృత్వంలో కీర్తిశేషులు కందుకూరు వీరేశలింగం పంతులు పురస్కారం 2023 వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి అవిర్నేని వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు మాల్యాద్రి, మాధవరావు, తెలుగు అధ్యాపకురాలు మెండూరు సాయిలక్ష్మి, బచ్చు జగన్, వెంకట మురళీకృష్ణ, కొల్లిపర వెంకట నరసింహారావు, నీలిశెట్టి శ్రీనివాసరావు, కంతేటి హరినాథబాబు, శివశంకరరావు, గ్రంథాలయ ఉద్యోగి ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్ :** మచిలీపట్నం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 29 వ వార్షిక మహోత్సవం, తెలుగు నాటక దినోత్సవం వేడుకలు స్థానిక మున్సిపల్ పార్కు ప్రాంగణంలోని వేదికపై రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన వేడుకలు ఆదివారంతో ముగిశాయి. రంగస్థలం సీనియర్ కళాకారులను ఘనంగా సత్కరించారు. దుర్యోధన మయసభ ఏకపాత్రాభినయం, కష్ణాంజనేయ నాటకం నుండి యుద్ధం సీను అందరినీ ఆకట్టుకున్నాయి. రెండురోజుల పాటు సంస్కతిక కార్యక్రమాలు హార్మోనియం, డోలక్ వాయిద్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. సంగీత సాహిత్యాలతో పాటు ఆయా పాత్రలకు తగినట్లుగా వేషాలు వేసుకుని నటులు అభినయించారు. కార్యక్రమాలు సకల కళల సమాహారంగా అందరినీ అలరించాయి. **అవనిగడ్డ :** సంఘసంస్కర్త కీర్తిశేషులు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలను అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వీరేశలింగం పంతులు చిత్రపటానికి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవయుగ వైతాళికుడు సంఘసంస్కర్త, స్త్రీ విద్యకు, వితంతు పునర్వివాహాల కోసం సామాజిక వివక్ష నిర్మూలనకు ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార పరిచినది కొల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు బండి రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, మండలి రామ్మోహనరావు, గుంటూరు వినయ్, బర్మా శ్రీనివాసరావు, యలవర్తి చిన్న, దిడ్ల జానకి, రాంబాబు, పులిగడ్డ నాంచారయ్య, చందన రంగారావు, కొక్కిలిగడ్డ పౌలు తదితరులు పాల్గొన్నారు.



అవనిగడ్డలో

వికలాంగులకు కృత్రిమ అవయవాలు

మచిలీపట్నం అర్బన్ : స్థానిక బృందావనపుర కళ్యాణ మండపంలో ఆదివారం కృష్ణాజిల్లా చాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండ్రస్టీస్ మచిలీపట్నం, బృందావనపుర కమిషన్ అండ్ హోల్‌సేల్ మర్చంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్, ఖమ్మం రోటరీ క్లబ్ సౌజన్యంతో ప్రమాదవశాత్తు లేక మధుమేహ వ్యాధితో అవయవాలు కోల్పోయిన వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందించారు. వికలాంగులకు కృత్రిమ అవయవాల అమరిక కోసం మార్చి నెలలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. 120 మందికి అవయవాల కొలతలు, సైజులు సేకరించారు. పరిసర గ్రామాల నుండి వచ్చిన వికలాంగులకు జైపూర్ టెక్నాలజీతో తయారు చేసిన కృత్రిమ అవయవాలు, పోలియో వ్యాధిగ్రస్తులకు కాలిపర్స్ వీల్ చైర్లు పంపిణీ చేశారు. పసుమత్తి రంగారావు, దొడ్డపనేని సాంబశివరావు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎపి ఫెడరేషన్ ఛాంబర్ అఫ్ కామర్స్, ఇండస్ట్రీస్ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు, మద్దుల గిరీష్ కుమార్, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎండూరి సురేష్, జల్లూరి గోపి, పసుమర్తి రాంబాబు, పల్లపోతు రంగ, అన్నం ఉపేంద్ర, మాటూరి పూర్ణ, ఉడత్తు శ్రీనివాసరావు, చెక్క అనిల్, సాదు మాల్యాద్రి, యక్కల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పోలియో వ్యాధిగ్రస్తులకు కాలిపర్స్ వీల్ చైర్లు పంపిణీ చేశారు. పసుమత్తి రంగారావు, దొడ్డపనేని సాంబశివరావు కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు.

అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడాలి : రివేరా

అవనిగడ్డ : కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న సాంస్కృతిక అణిచివేత, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని విరసం రాష్ట్ర కమిటీ సభ్యులు రివేరా పిలుపునిచ్చారు. శనివారం కోడూరు మండల పరిధిలోని సాలెంపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొక్కిలిగడ్డ మీరయ్య సంస్కరణ కార్యక్రమం నిర్వహించారు న్యాయవాది పరుచూరి రాఘవేంద్రరావు అధ్యక్షత వహించారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు మారిపోయిన పులిందర్రావు, బండారు వెంకటేశ్వరరావు రైతు సంఘం నాయకులు రేపల్లె యోగ ప్రకాష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పరుచూరి జనార్ధన్, జన్ను జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాభి స్మారక భవన నిర్మాణంపై మంకుపట్టు వీడాలి : కొనకళ్ల

కలెక్టరేట్ (కృష్ణా) : నూతనంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.రాజబాబు పట్టాభి స్మారక భవన నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించాలని బందరు మాజీ పార్లమెంటు సభ్యులు టిడిపి, జిల్లా అధ్యక్షుడు, కొనకళ్ళ నారాయణరావు కోరారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ సాధన సమితి సభ్యులు ఆదివారం కొనకళ్ళ నారాయణరావును ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి పాలకులు సృష్టిస్తున్న అడ్డంకులను తెలియజేస్తూ వినతి పత్రం, కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు(బుల్లయ్య), పట్టాభి స్మారక భవన నిర్మాణ సాధన సమితి సభ్యులు వేమూరి రామకృష్ణారావు, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, పి వి ఫణి కుమార్, కె.వెంకట కృష్ణారావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన

గుడివాడ : అగ్ని ప్రమాద సమయంలో లిఫ్టులను వాడకుండా మెట్ల మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలని గుడివాడ అగ్నిమాపక అధికారి జె.ఆంజనేయులు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం మూడవ రోజు సందర్భంగా గుడివాడ పట్టణములో కెపిఆర్ టవర్స్, ప్లాటినం టౌన్ షిప్ నాగవరప్పాడులో అగ్నిప్రమాదాలు వాటిని నియంత్రించే పద్ధతులపై ప్రత్యక్ష ప్రయోగం ద్వారా తెలియజేసి అపార్ట్ మెంట్ వాసులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి స్థానిక పెద్దలకు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందేలపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

బందరు మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న కోడిపందేలపై ఆదివారం బందరు తాలూక పోలీసులు దాడులు నిర్వహించి16 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎస్ఎన్ గొల్లపాలెంలో జరుగుతున్న కోడిపందాలపై దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకున్నారు.

చిల్డ్రన్స్ క్లబ్స్ సమ్మర్ క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆలిండియా రేడియో విశ్రాంత డైరెక్టర్ ముంజులూరు కృష్ణకుమారి అన్నారు. నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో వివిధ జిల్లాల్లోని చిల్డ్రన్స్ క్లబ్స్‌కు సమ్మర్ క్యాంపు వర్క్‌షాపు ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో అద్భుతమైన శక్తి సామర్థ్యాలు ఉంటాయని వాటిని వెలికితీయడానికి కృషి చేయాలన్నారు. సంవత్సరం పొడవునా విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పెట్టి ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ చిల్డ్రన్స్ క్లబ్‌ర బాలల సంఘం వంటి సంస్థలు ఇటువంటి సమ్మర్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. పూర్వకాలంలో తల్లులు తమ పిల్లలకు ఆహారం తినిపిస్తూ కథలు చెప్పేవారన్నారు. నేడు పిల్లలకు మొబైల్ చూపిస్తూ తినిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు నీతి కథలు సూక్తులు నేర్పాలని, ఇళ్ల వద్ద చిన్న పనులు చేయడం నేర్పిస్తూ ఉండాలని, పిల్లలతో కథలు చెప్పించడం, పదాలు పలికించడం చేయాలని అన్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ పిల్లలలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసే విధంగా శాస్త్రీయ పద్ధతుల్లో విద్యా బోధన ఉండాలన్నారు. బాల బాలికల్లో విద్యాభ్యాసం ఆటపాటలతో సాగే విధంగా ఉండాలన్నారు. మాతృభాషను సైతం పక్కనపెట్టి ఇంగ్లీషు భాషలో విద్యాబోధన ఉండాలని ఒత్తిడి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, నేటి బాల బాలికల్లో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసి శాస్త్రీయ అవగాహన పెంచే విద్యా పద్ధతులు అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా వేసవి శెలవుల్లో పిల్లలకు విజ్ఞానం వినోదం వికాసం కలిగించేలా సమ్మర్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ప్రపంచంలో మొదటగా సోవియట్ రష్యాలో బాల్యదశలోనే పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి సామాజిక స్పృహ,



మాట్లాడుతున్న కృష్ణకుమారి

శాస్త్రీయ పద్ధతుల్లో విద్యాబోధన కేంద్రాలు నిర్వహించేది అన్నారు. ఈ వర్క్‌షాపుకు బాలల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.రమాప్రభ అధ్యక్షత వహించగా ఆమె మాట్లాడుతూ కేరళ బాల సంఘం దేశంలోనే అతి పెద్ద సంస్థ అన్నారు. బాల్యదశ నుండి పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తూ సమాజంలో మంచి పౌరులుగా తయారు చేస్తుందన్నారు. ఈ వేసవిలో రాష్ట్ర వ్యాప్తంగా వేసవి శిబిరాల నిర్వహణ కోసం శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేపర్ క్రాఫ్ట్స్, సైన్స్ ప్రయోగాలు, టీమ్ గేమ్స్, వంటివి నేర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివనాగేశ్వరరావు, వివిధ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

నగరాల సత్రం పనులు పూర్తి చేయండి: వెలంపల్లి



ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీశైలంలో శ్రీ నగరాల వసతి సత్రం నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వెలంపల్లి శీనివాసరావు కోరారు. శ్రీశైల క్షేత్ర భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి నగరాలు కులస్తుల నిత్యాన్నదాన వసతి సత్రం కేంద్ర కార్యాలయం కొత్తపేటలో ఆదిఆరం ఘనంగా ప్రారంభమైంది. వెలంపల్లి మాట్లాడుతూ సిఎం సహకారంతో నగరాల కోరిక మేరకు శ్రీశైలంలో 50 సెంట్లు స్థలాన్ని సత్రం నిర్మాణ పనులకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిటీ ప్రధాన కార్యదర్శి కొరగంజి జగన్, అధ్యక్షులు నల్లాన సూర్యారావు, దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, ఎన్‌వి రావు, పిళ్లా రవి, కొరగంజి చక్రవర్తి, ప్రముఖ డొనర్ ఇలిపిళ్ల రంగనాయకమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరంకొరగంజి శేఖర్ బాబు మెమోరియల్ ట్రస్ట్, వెలంపల్లి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

చలివేంద్రం ఏర్పాటు



ప్రజాశక్తి-వన్‌టౌన్: వేసవి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు నిర్వహించడం అభినందనీయమని సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. ఆదివారం కొత్తపేట రాజా హైస్కూల్ వద్ద ఎన్టీఆర్ జిల్లా రెడ్డిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. బోయి సత్యబాబు పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ అన్ని సామాజిక సంఘాలు సమాజ సేవకు ముందుకు రావాలన్నారు. వేసవిలో ప్రజలకి దాహార్తి తీర్చే విధంగా కార్పొరేషన్ అన్ని ముఖ్యమైన కూడళ్లలో చలివేంద్రాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు సాంబశివరావు, సంక్షేమ సంఘం నాయకులు గౌరీ, వికె దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతిపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-విజయవాడ: గవర్నర్‌పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఆదివారం సరస్వతి సామ్రాజ్యం వారి అధ్వర్యంలో విద్యార్థులకు రామాయణంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ మాట్లాడుతూ నిత్యం ఆన్ లైన్ గేమ్స్ లో మునిగితేలే పిల్లలకు గేమ్స్, ఫజిల్స్ తో పాటూ రామాయణ పాఠాలు కూడా బోధించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలని అన్నారు. ప్రాచీన భారతీయ ఇతిహాసాల నుంచి జీవిత పాఠాలు, ప్రవర్తనా నైపుణ్యాలను నేర్పించే లక్ష్యంతో రామాయణం గురించి వివరించటం జరుగుతుందన్నారు. బొడ్డు సునీత రామాయణం గురించి తెలిపారు. అనంతరం బిహెచ్‌యస్‌విఆర్‌కె శర్మ కూచిపూడి నత్యం మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాదికారిణి కె.రమాదేవి, గ్రేడ్ 3 గ్రంథ పాలకురాలు వై.ధనలక్ష్మి, రికార్డ్ అసిస్టెంట్ జె.శంకర్, గోపాలరావు, ఫణిబాబు, దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.


సోనీ హెడ్‌ఫోన్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సోనీ ఆధ్వర్యంలో అత్యాధునిక ఫీచర్లలో డబ్ల్యుహెచ్ 1000 ఎక్స్‌ఎం5 వైర్‌లెస్ హెడ్‌ఫోన్లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎం.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన హెడ్‌ఫోన్ సాంకేతికతను అత్యంత ఆకర్షణీయంగా రూపొందించడంతో పాటు నూతన మిడ్‌నైట్ బ్లూ కలర్‌లో లభ్యమవుతుందని తెలిపారు. ఇది వినికిడి అనుభవాలను మరింత మెరుగుపరుస్తుందన్నారు. అమెజాన్ డాన్ ఇన్ ద్వారా గాని లేదా సోనీ అవుట్‌లెట్ స్టోర్లలోనూ లభ్యమవుతుందని తెలిపారు.

ఆర్యన్ రెనల్ కేర్ ఆసుపత్రి ప్రారంభం



ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఇటీవల కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి కారణంగా పెరుగుతున్న కాలేయ, మానసిక, శారీరక సమస్యలతో బాధపడుతున్న వారికి నాణ్యమైన వైద్య సేవలందించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. మారుతీ నగర్‌లో ఆర్యన్ రెనల్ కేర్ ఆసుపత్రిని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యం కోసం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా మాత్రమే అందరికీ ఆరోగ్యాన్ని అందించడం సాధ్యం కాదని చెప్పారు. సమాజంలో పేద వర్గాల వారికి వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని ఆసుపత్రి నిర్వాహకులకు సూచించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న సిఎం ఆకాంక్షలకు అనుగుణంగా నగరంలో ఆసుపత్రులు నిర్వహిస్తున్న వైద్యులందరూ సహకరించాలని కోరారు. ఆసుపత్రి నిర్వాహకులలో ఒకరైన డాక్టర్ పోతుల పవన్‌సాయి మాట్లాడుతూ నగరంలోని ప్రముఖ ఆసుపత్రులలో సేవలందించేందుకు తనకు అవకాశాలు వచ్చినప్పటికీ ఈ ప్రాంతంలోని ప్రజలతో ఉన్న అనుబంధం దృష్ట్యా ఆసుపత్రిని మారుతి నగర్‌లో స్థాపించినట్లు వివరించారు. ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యాధిగ్రస్తులకు సత్వరమే వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ ట్రస్టు, 108 వాహనాల ద్వారా కషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చాగంటి సింధు, కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



43వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-భవానీపురం: 43వ డివిజన్‌లో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా 43వ డివిజన్ టిడిపి అధ్యక్షులు దూది బ్రహ్మయ్య మరియు క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ కరిముల్లా ఆధ్వర్యంలో ఊర్మిళానగర్ బ్రహ్మంగారి గుడి ప్రాంతం మరియు రెడ్డి కాలనీలలో ఉన్న కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కునికి కొండయ్య, పూజల శ్రీనివాసరావు, టైలర్ వెంకటేశ్వర్లు, ఎస్. పాపారావు, ఎం. వెంకటేశ్వర్లు, నాలి నాగేశ్వరరావు, బజారు శ్రీనివాసరావు, ఈశ్వరమ్మ, జ్యోతి, ప్రవళిక, రోజా మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎం.కె.బేగ్ అండ్ నజ్మా బేగం చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో కొలగాని అశోక్ ఆధ్వర్యంలో చిట్టినగర్ ఫైజర్‌పేట రోడ్డులో ఆదివారం చలివేంద్రంను ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్ ఎం.ఎస్.బేగ్ మాట్లాడుతూ ఎం.కె.బేగ్ అండ్ నజ్మా బేగం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిఏటా వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనతరం బాటసారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ ఎం.ఎ.ఖాదీర్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బెవరసాయి సుధాకర్, 49 డివిజన్ అధ్యక్షులు నీలం మనోజ్‌కుమార్, సందక సురేష్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గగుడికి యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు ఆదివారం కావడంతో యాత్రికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్బముళ్ల భ్రమరాంబ ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారి ఆలయ పున:నిర్మాణ పనుల్లో భాగంగా ఆదివారం కర్నాటి రాంబాబు, దర్భముళ్ల భ్రమరాంబ సమక్షంలో శాస్త్రోక్తంగా ఆలయ శ్లాబు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డ్ సభ్యులు కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, వైదిక సిబ్బంది ఆర్. శ్రీనివాస శాస్త్రి, కార్యనిర్వాహక ఇంజినీర్ కె.వి.ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మను సినీనటుడు సాయిధరమ్‌తేజ్ ఆదివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయనకు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం ఆలయ అర్చకులు అందజేశారు.





ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు

ఇంద్రకీలాద్రిపై ధర్మపథంలో భాగంగా ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తుపైన గల వేదికపై విజయవాడకు చెందిన యల్లాజోస్యుల అనూరాధ కళా బృందం పలు భక్తి గీతాలకు చేసిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. వినాయక ప్రార్థన, సంగీత సామ్రాజ్య, సాంబశివ, పలుకే బంగారం, శివలీలలు నృత్య ప్రదర్శనలను రిషిత, భావన, రిజుత, జానకి, భావన, ఆదిత్య, దేవి, కావ్యలు తమ హావభావాలతో నృత్య ప్రదర్శనలు పలువురు భక్తులను అలరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఇఓ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు పాల్గొని పర్యవేక్షించారు.